సాక్షి
కరీంనగర్
ఆదివారం । 15 । అక్టోబర్ । 2023

న్యూస్‌రీల్

పుస్తకావిష్కరణ



పుస్తకం ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ కాశీం, రచయితలు

కరీంనగర్‌కల్చరల్: మన దేశంలో నేటికీ కులమే అస్తిత్వం చిహ్నంగా ఉందని ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ సీహెచ్ కాశీం అన్నారు. శనివారం సాయంత్రం తెలంగాణ రచయితల వేదిక, రైట్ ఎడ్యుకేషన్ ఫర్ బెటర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిలింభవన్‌లో కవి వీరగోని పెంటయ్య రాసిన 'రాజుల బూజులు– చదువుల సారం' పుస్త కాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సంభాషణ శైలిలో చిన్న వాక్యాలతో పెంటయ్య వ్యాసాలు సులభంగా రాశారని అభినందించారు. పుస్తక సమీక్షకుడు, తెరవే రాష్ట్ర అధ్యక్షుడు బూర్ల వెం కటేశ్వర్లు మాట్లాడుతూ, చరిత్రలోని రాజులు కాదు బహుజన వీరుడు సర్వాయి పాపన్నలాం టి వారు ఆదర్శనీయమంటూ చక్కని వ్యాసా లను రచయిత రాశాడని అన్నారు. పుస్తక రచ యిత పెంటయ్య మాట్లాడుతూ, కరెంటు వెలుగులు లేని కాలం నుంచి కడగండ్ల మధ్య సాగిన జీవితకాలపు ఎదురీతను భావితరాల స్ఫూర్తికై అక్షర బద్ధం చేస్తున్నానని వివరిం చారు. కార్యక్రమంలో రచయితలు కందుకూరి అంజయ్య, అన్నవరం దేవేందర్, బి.తిరుపతి, పి.బసవేశ్వర్ ఎస్.రాజేందర్ పాల్గొన్నారు.

బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీసీపీ, నాయకులు

జమ్మికుంట(హుజూరాబాద్): జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం లో ఈ నెల 16న నిర్వహించే బీజేపీ బహిరంగ సభ బందోబస్తు ఏర్పాట్లను కరీంనగర్ డీసీపీ లక్ష్మీనారాయణ శనివారం పరిశీలించారు. ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుం డా పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేయా లని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి, సీఐ రమేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, నాయకులు ఎర్రబెల్లి సంపత్‌రావు, జీడీ మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



తూముల నేహ

చొప్పదండి: పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థిని బాల్ బ్యాట్మింటన్ క్రీడాంశంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ స్వాతి తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహిం చిన రాష్ట్రస్థాయి పోటీల్లో తూముల నేహ ప్రతిభ కనబరిచిజాతీయస్థాయి ఎంపికైందని, ఈ నెల 15 నుంచి 19 వరకు ఛత్తీస్‌గఢ్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈసందర్భంగా నేహను ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయురాలు శారద, సిబ్బం ది, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్మికుల డిమాండ్స్ మేనిఫెస్టోలో పెట్టాలి



మాట్లాడుతున్న భాస్కర్

కరీంనగర్‌కల్చరల్: కార్మికుల డిమాండ్స్‌ను రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో పెట్టాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం కోతిరాం పూర్‌లోని ముకుందలాల్‌మిశ్రా భవనంలో జిల్లా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వేస్తే చేతి నిండా పని, కడుపు నిండా తిండి, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ రద్దు చేసి అందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, న్యాయమైన డిమాండ్స్ ప్రభుత్వం పరిష్కరిం చకపోగా ఆందోళన చేస్తున్న కార్మికులను నిర్బంధంతో అణచివేయాలని ప్రయత్నం చేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో కార్మికవర్గం డిమాండ్స్ పెట్టాలని డిమాండ్ చేశారు. లేకుం టే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని రాజకీయపరమైన నిర్ణయాలు తీసుకుంటామ న్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి, నాయకులు వెంకటేశ్, కూర పాటి రమేశ్, ఎడ్ల రమేశ్, శ్రీనివాస్, గుడికం దుల సత్యం, జనగాం రాజమల్లు, మారెళ్ళ శ్రీలత, కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రామరామ రామ ఉయ్యాలో..



మహాశక్తి ఆలయంలో..



సంబరాల్లో ఎంపీ సంజయ్ దంపతులు



రాంనగర్‌లో..



కరీంనగర్‌కల్చరల్: రామరామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.. అంటూ పూలపండుగ శనివారం జిల్లావ్యాప్తంగా సంబురంగా ప్రారంభమైం ది. మహిళలు పాటలు పాడుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ ఆడారు. యువతులు, చిన్నారులు డీజే పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కరీంనగర్ చైతన్యపురిలోని శ్రీమహాశక్తి ఆలయంలో బీజేపీ జాతీయ ప్రధానకార్య దర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ సతీమణి అపర్ణ, భగత్‌నగర్ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద మేయర్ సతీమణి అపర్ణ వేడుకల్లో పాల్గొన్నారు. రాం నగర్‌లో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగ ణంలో డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపరాణి హరిశం కర్ సంబరాల్లో పాల్గొన్నారు. విద్యానగర్‌లోని ప్యారిస్‌లో కాలనీలో బతుకమ్మల పోటీలో విజేతలకు మేయర్ సునీల్‌రావు బహుమతులు ప్రదానం చేశారు.

దారులన్నీ తెలంగాణ భవన్‌కే..

- నేడు బీ ఫారాలు అందుకోనున్న 'కారు' పార్టీ అభ్యర్థులు
- విజయంపై ధీమాతో రాజధానికి ప్రయాణం
- మూడోసారి అందుకునే వారే అధికం..



సాక్షి ప్రతినిధి, కరీంనగర్: ఎన్నికల పరుగుపందెం లో ముందంజలో ఉన్న అధికార బీఆర్‌ఎస్ పార్టీ.. బరిలో నిలిచే అభ్యర్థులకు ఆదివారం బీ ఫారాలు అందించనుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా నుం చి అసెంబ్లీ బరిలోకి దిగనున్న అభ్యర్థులంతా ఉదయం 9గంటల వరకు తెలంగాణ భవన్‌కు చేరు కోనున్నారు. అక్కడ 11 గంటలకు సీఎం చేతుల మీదుగా బీ ఫారాలు అందుకోనున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు, కొత్త అభ్యర్థులతో పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కాసేపు మాట్లాడుతారు. భోజనం అనం తరం వారంతా తిరుగుముఖం పడతారు. హుస్నా బాద్‌లో సభా ఏర్పాట్ల నేపథ్యంలో కరీంనగర్, సిద్దిపేట, హుస్నాబాద్ నేతలు కాస్త ముందుగానే బయల్దేరుతారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఆశావహులు చాలామంది రాజధానికి చేరుకున్నారని సమాచారం. వీరిలో ముగ్గురు తొలిసారి, ఇద్దరు రెండోసారి, ఆరుగురు మూడోసారి, ఒకరు ఐదోసారి, మరొకరు ఏడోసారి బీ ఫారాలు అందుకోనుండడం గమనార్హం.

విజయంపై ధీమా..

పదేళ్లుగా పార్టీ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులే తమను తిరిగి గెలిపిస్తా యని గులాబీ పార్టీ నేతలు ధీమాగా ఉన్నారు. 2018 ముందస్తు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుచుకున్న 88 సీట్లకు మించి ఈసారి విజయం సాధిస్తామంటు న్నారు. గత రెండు ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 12 స్థానాల్లో జయకేతనం ఎగురవేస్తూ వచ్చిన తాము.. ఈసారి 13కు 13 సీట్లు గెలిచి తీరు తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శనివారం తో అమావాస్య ముగియనుంది. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ సభతో పార్టీ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారానికి సమరశంఖం పూరించను న్నారు. ఆ వెంటనే బీ ఫారాలు అందుకున్న అభ్యర్థు లంతా ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయను న్నారు. చాలామంది నాయకులు ఎన్నికల ప్రచార రథాలను ఇప్పటికే సిద్ధం చేసుకున్నారు.

ఈ దఫాతో ఎవరెన్నిసార్లంటే..

- కొప్పుల ఈశ్వర్, ధర్మపురి: ఏడుసార్లు (2004, 2008, 2009, 2010, 2014, 2018, 2023)
- కేటీఆర్, సిరిసిల్ల: ఐదుసార్లు (2009, 2010, 2014, 2018, 2023)
- గంగుల కమలాకర్, కరీంనగర్: మూడు సార్లు (2014, 2018, 2023)
- పుట్ట మధు మంథని: మూడుసార్లు (2014, 2018, 2023)
- దాసరి మనోహర్‌రెడ్డి, పెద్దపల్లి: మూడు సార్లు (2014, 2018, 2023)
- రసమయి బాలకిషన్, మానకొండూరు: మూడుసార్లు (2014, 2018, 2023)
- వొడితెల సతీశ్‌బాబు, హుస్నాబాద్: మూడు సార్లు (2014, 2018, 2023)
- డాక్టర్ సంజయ్, జగిత్యాల: మూడుసార్లు (2014, 2018, 2023)
- సుంకె రవిశంకర్, చొప్పదండి: రెండుసార్లు (2018, 2023)
- కోరుకంటి చందర్, రామగుండం: రెండు సార్లు (2009, 2023)

తొలిసారి అందుకునేవారిలో

- డాక్టర్. కె.సంజయ్ (కోరుట్ల) : తొలిసారి
- పాడి కౌశిక్‌రెడ్డి (హుజూరాబాద్): తొలిసారి
- సీహెచ్ లక్ష్మీనరసింహారావు (వేములవాడ): తొలిసారి

2018 పునరావృతం



గతంలో రెండుసార్లు కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫారాలు తీసుకున్నాను. ఆదివారం మూడోసారి బీఫారం అందుకోవడం ఆనందంగా ఉంది. ఈసారి ఎన్నికల్లోనూ మేం 2018 ఎన్నికల ఫలితాలను పునరావృతం చేస్తాం. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలతోపాటు ప్రజలు మా వైపే ఉన్నారు.

– గంగుల కమలాకర్, మంత్రి


విజయంపై పూర్తి విశ్వాసం



ఇప్పుడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి విజయం సాధిస్తానని పూర్తి విశ్వాసంతో ఉన్న. హుజురాబాద్లో జరిగిన ఉప ఎన్నికల తర్వాత ప్రజలు టీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని కాంక్షిస్తున్నారు. వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే. ఎమ్మెల్యేగా గెలిపిస్తే కేసీఆర్ నాయకత్వంలో హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి 1,000 కోట్ల నిధులు తీసుకువస్తా. నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏందో చూపిస్తా. ప్రజలు బీఆర్‌ఎస్ ప్రభుత్వం వైపే ఉన్నారు. ఈసారి హుజురాబాద్లో ఎగిరేది బీఆర్‌ఎస్ జెండానే.

– పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ

సేవలకు గుర్తింపుగా అవకాశం



మానకొండూరు ప్రజలకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా సీఎం కేసీఆర్ నాకు మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చారు. 2018లో 40 వేల పైచిలుకు మెజార్టీతో గెలిచా. ఈసారి మెజార్టీ 50 వేలు దాటుతుందని ఆశిస్తున్నా. అలాగే ప్రజలకు మరోసారి సేవ చేసే అవకాశం లభించాలి. కళాకారుడికి రెండుసార్లు పట్టం కట్టి ప్రజలు గుండెల్లో పెట్టు కున్నారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఈసారి బంపర్ మెజార్టీతో గెలిపిస్తాయి. మూడోసారి అవకాశం ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

– రసమయి బాలకిషన్, ఎమ్మెల్యే, మానకొండూర్

జంగ్ తెలంగాణ

అంతులేని అభిమానం



కరీంనగర్ మంకమ్మతోటలో..



జమ్మికుంటలో భారీ స్క్రీన్

కరీంనగర్‌స్పోర్ట్స్/హుజూరాబాద్/జమ్మికుంట: క్రి కెట్‌కు వీరాభిమానులు మన ఇండియన్స్. ప్రపంచ కప్‌లో భాగంగా శనివారం ఇండియా, పాక్ మధ్య మ్యాచ్ జరిగింది. దీంతో ఎక్కడికక్కడే అభిమాను లు టీవీలకు అతుక్కుపోయారు. కరీంనగర్ మంక మ్మతోటలోని ఓ టీవీ సెంటర్‌లో మ్యాచ్‌ను అభిమా నులు ఆసక్తిగా తిలకిస్తూ ఎంజాయ్ చేశారు. హు జూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట, జ మ్మికుంట, కమలాపూర్, హుజూరా బాద్ మండలా ల్లో ప్రజలు క్రికెట్ చూసేందుకు విప్ కౌశిక్‌రెడ్డి భారీ స్క్రీన్లు ఏర్పాటు చేయించారు. పాక్‌పై ఇండియా గెలుపొందడంతో ఆనందంతో సందడి చేశారు.

నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం



రాస్తారోకో చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

కరీంనగర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడుతు న్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నేతలను నిరుద్యోగులంతా ఏకమై తరిమికొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. టీఎస్‌పీఎస్సీలో అవకతవకలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శనివారం సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, టీజేఎస్, టీడీపీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే నిరుద్యో గుల బాధలు తీరుతాయని ఎన్నో కలలు కన్నారని, నిరుద్యోగుల కలలు తీరకపోగా వారి కన్నీటికి సీఎం కారణమవుతున్నారన్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని, పరీక్షలు రాసిన అభ్యర్థులకు రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్‌కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గీట్ల ముకుందరెడ్డి, గుడికందుల సత్యం, ఎడ్ల రమేశ్, కసిరెడ్డి మణికంఠరెడ్డి తదితరులు పాల్గొ న్నారు. రాస్తారోకోతో కొద్దిసేపు వాహనాల రాకపో కలకు అంతరాయం ఏర్పడింది. నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు.

నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

- ఎన్నికల అధికారి లక్ష్మీకిరణ్



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి లక్ష్మీ కిరణ్

తిమ్మాపూర్(మానకొండూర్): ఎన్నికల ప్రవ ర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని మానకొండూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మీప్రసన్న కిరణ్ సూచించారు. శనివారం తిమ్మాపూర్ మండలం అలుగునూర్‌లోని ఓ హోటల్‌లో మానకొం డూరు నియోజకవర్గ ఆయా శాఖల ఎన్నికల అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావే శంలో మాట్లాడారు. ఎన్నికల్లో సెక్టోరియల్ ఆఫీసర్స్ పాత్ర కీలకమన్నారు. కోడ్ అమలు నుంచి పోలింగ్ జరిగే వరకు సెక్టోరియల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొ న్నారు. ఈసారి వృద్ధులకు, పోలింగ్ స్టేషన్ రాలేని పరిస్థితి ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ పద్ధ తిలో ఓటు వేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని, దీనిపై గ్రామాల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంద న్నారు.

చాలెంజ్‌గా తీసుకోవాలి

ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు చాలెంజ్‌గా తీసుకుని పనిచేయాలని ఎన్నికల అధికారి సూచించారు. సమష్టిగా పనిచేస్తేనే ఎన్నికల ప్రక్రియ విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ఏర్పాటు చేసిన మూడు కమిటీలు సమన్వయం తో పని చేయాలన్నారు. కరీంనగర్ రూరల్‌ఏ సీపీ కరుణాకర్‌రావు మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్న ప్రస్తుత తరుణంలో సోషల్ మీడియాలో రాజకీయాలకు సంబంధించి అనుచిత పోస్టులు పెట్టే వారిపై, ఆయా వాట్సాప్ గ్రూపుల అడ్మిన్లపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది సోషల్ మీడియాలోని అనుచిత పోస్టులపై నిఘా ఉంచాలని కోరారు. రాజకీయ పార్టీలు ర్యాలీలు, సమావేశాలకు తప్పనిసరిగా అను మతి తీసుకోవాలని, ఇందుకుగాను ఎన్నికల సంఘం సువిధ యాప్ ఏర్పాటు చేసిందని వివ రించారు. సమావేశంలో ఏసీపీ మాధవి, మాన కొండూరు నియోజకవర్గ తహసీల్దార్, సీఐలు, ఎస్సైలు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రవళికకు కొవ్వొత్తులతో నివాళి



నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కరీంనగర్‌టౌన్: గ్రూప్– 2 పరీక్షను కేసీఆర్ ప్రభుత్వం వాయిదా వేయడంతో మనస్తాపానికి గురై నర్సంపేటకు చెందిన ప్రవళిక శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. శనివారం రాత్రి కాంగ్రెస్ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైన కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. ప్రవళిక లాంటి ఎంతోమంది నిరుద్యోగ యువత పాపం తగిలి కేసీఆర్ ప్రభుత్వం అధికారం కోల్పోతుందన్నారు. ఏ ఆశయాల సాధనకు కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందో అవి నెరవేర్చేందుకు ముందుంటుందని, నిరుద్యోగులు తొందరపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, తాజుద్దీన్, సమద్ నవాబ్, శ్రవణ్‌నాయక్, పోచయ్య, అరుణ్‌కుమార్, నరేశ్, అఖిల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జగజ్జనని.. శక్తి స్వరూపిణి



• నేటి నుంచి దేవీ నవరాత్రోత్సవాలు • వేడుకలకు సిద్ధమైన మండపాలు

కరీంనగర్‌కల్చరల్: అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. త్రిశక్తి స్వరూపిణి.. సకల జగత్తుకు మూలం, త్రిమూర్తులకు శక్తి ప్రదాత, త్రిలోకేశ్వరీ సకలాభీష్ట ప్రదాయిని అయిన దేవి నవరాత్రోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమవుతాయి. అశ్వయుజ శుద్ధ పాఢ్యమి నుంచి ప్రారంభమయ్యే నవరాత్రుల్లో తొలిరోజు అమ్మవారిని కలశస్థాపనం చేసి ప్రతిష్ఠిస్తారు. అప్పటి నుంచి విజయదశమి వరకు దేవీనవరాత్రులు నిర్వహిస్తారు.

తొమ్మిది అవతారాలు

శక్తి స్వరూపిణి, ఆది పరాశక్తి అయిన దుర్గామాతను శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కంధమాత, కాత్యాయణి, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిరాత్రి తొమ్మిది అవతారాల్లో భక్తులు కొలుస్తారు.

ప్రీతిపాత్రమైన రోజులు

రుద్ర రూపిణీ భద్రకాళిగా ఎనిమిదవ రోజు జన్మించిన చాముండి తొమ్మిదవ రోజు వీరవిహారం చేసి దైత్య సంహారం చేసిందని పురాణాలు చెబుతున్నాయి. పదో రోజు విజయలక్ష్మీగా జనుల ఆనందోత్సవాలకు ప్రతీకగా పూజలందుకుంటుంది. నవరాత్రుల్లో చివరి మూడురోజులు అత్యంత ప్రీతిపాత్రమైనవి. వీటినే మనం దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి పేరిట ఉత్సవాలు జరుపుకుంటాం. రోజుకో రూపంలో అమ్మవారు దర్శనం ఇస్తారు.

శైలపుత్రి

చైతన్యశక్తి శైలపుత్రి, త్రిమూర్తి స్వరూపిణి ఆది పరాశక్తి సతీదేవిగా యోగాగ్నిలో తనువు చాలించింది. తిరిగి మీనా హిమవంతులకు శైలపుత్రీదేవిగా జన్మించింది. నందివాహనంపై త్రిశూల ధారిణిగా స్త్రీ శక్తిని లోకానికి తెలయజేసింది.

బ్రహ్మచారిణి

సంకల్పబలం బ్రహ్మచారిణి. బ్రహ్మచారినిగా నియమనిష్ఠలతో తపస్సు చేసి శివుడిని వరించింది. చేతిలో కమండలంతో మాలధారిణిగా నిత్య తపో ముద్రాంకితగా దర్శనమిస్తుంది. ఈ రూపంలోని దుర్గాను ఆరాధించినవారికి ఏకాగ్రత దీక్ష అలవడుతుంది.

చంద్రఘంటాదేవి

మనసుకు మార్గదర్శి చంద్రఘంటాదేవి. ఈ రూపంలో అమ్మవారిని ఆరాధించేవారికి శాంతి, సౌభాగ్యాలు కలుగుతాయని ప్రతీతి.

కుష్మాండ దుర్గ

సర్వ దుఃఖహారిణి కుష్మాండదుర్గ. శారీరక, మానసిక రుగ్మతలను పారదోలే రూపం కుష్మాండదుర్గ. వర, అంకుశ, పాశ, అభయ ముద్రలతో కూడిన అష్ట భుజాలతో కోటి సూర్యప్రభలతో ప్రకాశించే జనని అభయ ప్రదాయిని.

స్కంధమాత

మాతృదేవోభవ అనే సందేశాన్ని, అమ్మతత్వాన్ని మానవాళికి ప్రబోధంగా, మాతలకే మాతా అయి శ్వేత వర్ణశోభితగా, ఆదిమాతగా కుమార స్వామిని లాలించే అమ్మ రూపంలో వెలుగొందే దివ్యమూర్తి.

జ్ఞానశక్తి కాత్యాయనీదేవి

సృష్టి, స్థితి, లయలకు హేతువైన శక్తి. సకల సంసార బంధాలకు కారుకురాలు. భవసాగరాల నుంచి మానవుల్ని ఉద్ధరించే శక్తి. సింహ వాహనం అధిరోహించి కరవాలం చేబుని రాక్షసత్వాన్ని పారదోలే జగద్రక్షిణిగా శోభిల్లుతుంది.

కాళరాత్రి

ప్రాణికోటి జీవితాల్లోని గ్రహబాధలు తొలగించి మృత్యువుకే భయం కలిగిస్తూ దుర్గుణాలు, దుష్టశక్తులను పారదోలి సత్యకర్మల్ని ప్రేరేపిస్తూ మంచి బుద్ధిని పెంచుతుంది.

మహాగౌరీ

మంగళ స్వరూపిణి మహాగౌరి. ఆదిపరాశక్తి భయంకర కాళ స్వరూపాన్ని విసర్జించిన అమ్మవారు ధవళకాంతితో వెలిగిపోయే మంగళ స్వరూపిణిగా మహాగౌరి అవతరించింది. తెల్లని వస్త్రాలు ధరించి, త్రిశూలం చేబూని శతకోటి దివ్యకాంతుల్ని భక్తజనకోటికి అభయ ప్రదానం చేస్తూ శోభిల్లుతుంది.

సిద్ధిధాత్రీ

మోక్షప్రదాత్రి సిద్ధిధాత్రీ. భౌతిక జీవనంలో సర్వసిద్ధులూ అనుగ్రహించే సిద్ధిధాత్రి అద్వైత సిద్ధికి ప్రేరణనిస్తుంది. అష్ట సిద్ధులను మోక్షమును ప్రసాదిస్తుంది.

అపరాజిత

అపరాజిత శ్రీరాజేశ్వరీదేవి. సర్వమానవ జీవితాల్లో సర్వశక్తికి కేంద్రస్థానం జగజ్జననే. శరన్నవరాత్రుల్లో అమ్మవారికి విశేష అలంకారాలు ముగిశాక విజయదశమి రోజు శ్రీరాజరాజేశ్వరిగా దర్శనమిస్తుంది.

'అల్ఫోర్స్'లో అంబరాన్నంటిన సంబరాలు



వేడుకల్లో మహిళలు, యువతులు, చిన్నారులు



సంబరాల్లో చైర్మన్ నరేందర్‌రెడ్డి, మంత్రి సతీమణి రజిత, కలెక్టర్ సతీమణి పుష్పకుమారి తదితరులు

కొత్తపల్లి(కరీంనగర్): కరీంనగర్‌లో అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. 'అల్ఫోర్స్ డిలైట్ –2023' పేరిట జెన్‌నెక్స్ మైదానంలో శనివారం రాత్రి నిర్వహించిన వేడుకలను మంత్రి సతీమణి గంగుల రజిత, కలెక్టర్ సతీమణి పుష్పకుమారి, డాక్టర్ వి.వనజారెడ్డి, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి గౌరమ్మపూజలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యా సంస్థల ఉపాధ్యాయినులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ పాటలకు ఆటలాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల బతుకమ్మలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స



మాట్లాడుతున్న డాక్టర్ ఎస్.శ్రీకాంత్‌రాజు

కరీంనగర్‌టౌన్: అక్యూట్ లింబ్ ఇస్కిమియాతో బాధపడుతున్న ఓ మహిళకు యశోద ఆస్పత్రిలో విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించినట్లు ప్రముఖ వాస్కులర్ అండ్ ఎండోవాస్కులర్ సర్జన్, ఫుట్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎస్.శ్రీకాంత్‌రాజు తెలిపారు. శనివారం చికిత్స వివరాలు వెల్లడించారు. వేములవాడకు చెందిన పి.విద్యులత ఇస్కిమియాతో బాధపడుతూ హైదరాబాద్ హైటెక్‌సిటీ యశోద ఆసుపత్రికి రాగా ఎడమ పైభాగంలో ట్రాన్స్ ప్రాచీయల్ ఎంబోలెక్టమీ మెరుగైన పెర్ఫ్యూజన్‌తో సాధారణ ఫలితాలు వచ్చాయన్నారు. పేషెంట్ ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంతో ఉందని తెలిపారు. ఈ వ్యాధి దమనుల వ్యాధి ఉన్న రోగులు లేదా స్టెంటింగ్, బైపాస్ జరిగిన రోగుల్లో అత్యధికంగా సంభవిస్తుందన్నారు. యశోదలో మెరుగైన వైద్య సదుపాయాలు ఉండడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. అంకితభావం కలిగిన తమ వైద్య నిపుణులు చాలెంజింగ్‌గా ఉన్న పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన చికిత్స అందించడానికి అవిశ్రాంతంగా పని చేస్తారని తెలిపారు. ఈసందర్భంగా పేషెంట్ విద్యులత మాట్లాడుతూ, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న తనకు మెరుగైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన యశోద వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా శ్రీ అర్జున్ కార్వ, తండ్రి: భగవాన్‌దాస్ కార్వ మరియు క్రిష్ణ కార్వ, తండ్రి: వేణుగోపాల్ కార్వ, నివాసం: ఇంటి నెం. 4-2-74, టవర్ రోడ్, కరీంనగర్ గార్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ మెయిన్ బ్రాంచ్ నందు లోను నిమిత్తము ఒద్యారం గ్రామములో వున్న నాన్ అగ్రికల్చర్ భూమి సర్వే నెం. 166 & 167/ఎ, మొత్తం విస్తీర్ణం ఎ. 6-12 గు॥ డాక్యుమెంట్ నెం. 3008/2009, తేది: 05-10-2009, 3737/2009, తేది: 30-11-2009, 3818/2009, తేది: 14-12-2009, 3960/2009, తేది: 26-12-2009, 451/2008, తేది: 10-03-2008, 84/2005, తేది: 27-01-2005, 176/2007, తేది: 31-01-2007, 5/2007, తేది: 03-01-2007 మరియు 2880/2006, తేది: 27-11-2006 యస్.ఆర్.ఓ. గంగాధర గల భూమిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ మెయిన్ బ్రాంచి నందు తనఖా పెట్టుటకు ధరఖాస్తు చేసియున్నారు. ఇట్టి సమయంలో ఈ ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్స్ డాక్యుమెంట్ నెం. 3008/2009, తేది: 05-10-2009, 3737/2009, తేది: 30-11-2009, 3818/2009, తే ది: 14-12-2009, 3960/2009, తేది: 26-12-2009, 451/2008, తేది: 10-03-2008, 84/2005, తేది: 27-01-2005, 176/2007, తేది: 31-01-2007, 5/2007, తేది: 03-01-2007 మరియు 2880/2006, తేది: 27-11-2006 యస్.ఆర్.ఓ. గంగాధర (9) దస్తావేజులు పోయినవి అని తెలిపినారు. పై విషయం గంగాధర పోలీస్ స్టేషన్‌లో కూడా ఒరిజినల్ లింకు డాక్యుమెంట్స్ పోయినవి అని ధరఖాస్తు చేసినారు.

కావున పోయినటువంటి పై తొమ్మిది డాక్యుమెంట్స్ పైన ఎవరికైన అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ నోటీసు ప్రచురించిన తేది: నుండి 5 రోజులలోగా ఈ క్రింద తెలుపబడిన చిరానామాలలో వారికి తెలియజేయగలరు. లేనిచో ఎటువంటి అభ్యంతరాలు లేవని బ్యాంకు వారు భావించి పైన పేర్కొన్న వారికి బ్యాంక్ లోన్ మంజూరు చేయుదురు.

సం/- నీరుమల్ల శంకర్, ఎల్.ఎల్.బి. అడ్వకేట్
ఫ్లాట్ నెం. 402, ఇంటి నెం. 3-1-285/6
సాయిరాజా రెసిడెన్సీ, క్రిస్టియన్ కాలనీ, కరీంనగర్
సెల్: 90108 05888, 94416 45656

తేది: 14-10-2023

సంక్షేమ పాలన ప్రభుత్వాన్ని గెలిపిద్దాం



మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట(హుజూరాబాద్): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపిద్దామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని కోరపల్లి, వెంకటేశ్వరపల్లి, బిజిగిరి షరీఫ్, నాగంపేటలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలను ఆదరించించేది ఒక్క బీఆర్‌ఎస్ పార్టీయే అన్నారు. ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత



పోలీసుల అదుపులో నిందితులు

కరీంనగర్‌క్రైం: గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురిని ఎక్సైజ్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కిసాన్‌నగర్‌లో చేసిన దాడుల్లో ఎండీ తాజ్‌బాబా, ఎస్.సిద్దార్థ అలియాస్ చింటు, యాదగిరి వద్ద 606 గ్రాముల ఎండు గంజాయి పట్టుకున్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుళ్లు మోసిన్, నగేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు చీల్చడానికే బీజేపీలోకి 'ఆరెపల్లి'



మాట్లాడుతున్న తిరుపతి

మానకొండూర్: మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్ ఓట్లు చీల్చడానికే బీజేపీలోకి వెళ్లాడని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి రామిడి తిరుపతి ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయిందని, సంక్షేమ పథకాల్లో అనేక వైఫల్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రజాదరణ బలంగా ఉందని, ఆయనను ఓడించేందుకు ఆరెపల్లి మోహన్ బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలోకి వెళ్లారన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ ఎన్ని చీకటి ఒప్పందాలు చేసుకున్నా ప్రజాభిమానాన్ని పొందలేరని, కవ్వంపల్లి ఎమ్మెల్యేగా గెలువాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, నాయకులు సాయిరి దేవయ్య, ద్యావ శ్రీనివాస్‌రెడ్డి, రామిడి తిరుమల్‌రెడ్డి, మీస సత్యనారాయణ, చలిగంటి ఓదెలు, కనకం అశోక్, ముక్కెర సతీశ్, కోండ్ర సురేశ్ పాల్గొన్నారు.

జంగ్ తెలంగాణ

బహిరంగ సభ విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

జమ్మికుంట(హుజూరాబాద్): జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 16న నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సభ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. సభకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరవుతారని బీజేపీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేశ్, నియోజకవర్గ ఇన్‌చార్జి మాడ గౌతమ్‌రెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, సంపెల్లి సంపత్‌రావు, ఆకుల రాజేందర్, పల్లపు రవి, తిరుపతి, శ్రీను, కొండల్‌రెడ్డి, మోడెం రాజు, సమ్మయ్య, ఎగ్గెటి హరీశ్, రాచపల్లి వెంకటేశ్, సురేందర్‌రెడ్డి, అజయ్, పసునూటి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

చేపలవేటకు వెళ్లి యువకుడి మృతి



రాజశేఖర్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): చేపలవేటకు వెళ్లిన ఓ యువకుడు చెరువులో చిక్కుకుని ఊపిరాడక మృతిచెందిన సంఘటన మండలంలోని బండలింగంపల్లిలో పండుగపూట విషాదం నింపింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు. మండలంలోని బండలింగంపల్లికి చెందిన అనరాశి రాజశేఖర్(35) కొంతకాలంగా ఎల్లారెడ్డిపేటలో నివసిస్తున్నాడు. మండలకేంద్రం శివారులోని గిద్దెచెరువులో శనివారం ఉదయం చేపలు పట్టడానికి వెళ్లాడు. చేపలు పడుతూ లోతుగా ఉన్న ప్రాంతానికి వెళ్లాడు. అక్కడ బురదలో చిక్కుకుని బయటకు రాలేకపోయాడు. ఎంతసేపటికి రాజశేఖర్ బయటకు రాకపోవడంతో చెరువు గట్టుపై ఉన్న వారికి అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై రమాకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే గజ ఈతగాళ్లను రంగంలోకి దింపి గాలింపు చర్యలు తీసుకున్నారు. రెస్క్యూ టీం, గత ఈతగాళ్లు దాదాపు 6 గంటలపాటు గాలించి మృతదేహాన్ని గుర్తించారు. సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఏర్పాటుచేసిన ప్రత్యేక అంబులెన్స్‌లో సిరిసిల్లలో పోస్టుమార్టంకు తరలించారు. మృతునికి భార్య రేణుక, మూడేళ్ల కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పండుగపూట విషాదం

• బైక్ అదుపుతప్పి ఆశవర్కర్ మృతి
• పరామర్శకు వచ్చి ప్రాణాలు కోల్పోయిన సులోచన



సులోచన(ఫైల్)

ముస్తాబాద్(సిరిసిల్ల): అనారోగ్యంతో ఉన్న అల్లుడిని పరామర్శించేందుకు వచ్చిన మహిళ రోడ్డు ప్రమాదంలో అసువులు బాసింది. బైక్ అదుపుతప్పి కింద పడిపోగా.. తీవ్ర గాయాలతో దుర్మరణం చెందింది. ఎస్సై శేఖర్ తెలిపిన వివరాలు. సిద్దిపేట జిల్లా జక్కాపూర్‌కు చెందిన ఆశవర్కర్ కోల సులోచన(49)–రాజారాం దంపతుల కూతురు రేఖను మండలంలోని గూడెంకు చెందిన యువకుడికి ఇచ్చి వివాహం చేశారు. ఇటీవల అల్లుడికి ఆపరేషన్ కావడంతో పరామర్శించేందుకు శుక్రవారం వచ్చి, రాత్రి అక్కడే ఉన్నారు. శనివారం ఉదయమే జక్కాపూర్‌కు బైక్‌పై బయలుదేరారు. ముస్తాబాద్ నుంచి తెర్లుమద్ది వరకు ఉన్న బీటీ రహదారి పలుచోట్ల పనులు పూర్తికాక కంకర తేలింది. కంకర తేలిన రోడ్డుపై వెళ్తుండగా తెర్లుమద్ది శివారులో బైక్ అదుపుతప్పి కింద పడిపోయింది. ఈ సంఘటనలో సులోచన తలకు తీవ్ర గాయాలయ్యాయి. రక్తస్రావం అధికమవడంతో అక్కడికక్కడే మృతిచెందింది. జక్కాపూర్‌లో ఆశవర్కర్‌గా పనిచేస్తున్న సులోచన మృతితో కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. పండుగపూట జక్కాపూర్‌లో విషాదం అలుముకుంది. మృతురాలి కూతురు రేఖ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకొని వృద్ధుడి ఆత్మహత్య

కరీంనగర్‌క్రైం: భార్య చనిపోయిందని మానసికంగా బాధపడుతూ ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కరీంనగర్ టూటౌన్ పోలీసుల వివరాల ప్రకారం.. కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన మాడపాటి శ్రీపతిరావు(57) భార్య ఏడు నెలల క్రితం గుండెసంబంధిత వ్యాధితో మృతిచెందింది. అప్పటి నుంచి శ్రీపతిరావు మానసిక వేదనతో బాధపడుతున్నాడు. శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు చూసి పోలీసులకు సమాచారమందించారు. మృతుడి కుమారుడు సుజిత్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తంగళ్లపల్లిలో చోరీ

తంగళ్లపల్లి(సిరిసిల్ల): తంగళ్లపల్లిలోని భూర స్వరూప ఇంట్లో శుక్రవారం దొంగలుపడిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఉదయం 11 గంటలకు విధులకు వెళ్లిన స్వరూప రాత్రి ఇంటికి తిరిగొచ్చే సరికి ఇంటి తాళాలు పగలగొట్టినట్లు గుర్తించింది. ఇంట్లోకి వెళ్లి చూడగా రూ.20వేల నగదుతోపాటు 8 తులాల వెండి అపహరణకు గురైంది. ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, క్లూస్ టీమ్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యేగా పోటీకి 'జాగిరి' దరఖాస్తు



దరఖాస్తు సమర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

గన్నేరువరం(మానకొండూర్): వైఎస్సార్‌టీపీ నుంచి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు మండలంలోని గునుకులకొండాపూర్‌కు ఆ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జాగిరి శ్రీనివాస్‌గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జి లింగారెడ్డికి శనివారం దరఖాస్తు ఫారం అందజేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. వైఎస్సార్ ఆశయ సాధనకు గత రెండేళ్లుగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. తనకు అవకాశం కల్పించాలని కోరారు.

విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరి రిమాండ్

కరీంనగర్‌క్రైం: పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కరీంనగర్ వన్‌టౌన్ సీఐ రవికుమార్ తెలిపారు. అంబేడ్కర్ స్టేడియం చౌరస్తా వద్ద శనివారం వేకువజామున బ్లూకోల్ట్ పోలీసులు హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, ప్రవీణ్ విధులు నిర్వహిస్తుండగా, కొత్త యాస్వాడకు చెందిన వంగల సాగర్‌రెడ్డి, కట్టరాంపూర్‌కు చెందిన వీర్ల శ్రీధర్‌రావులు వాగ్వాదానికి దిగారు. విధులకు ఆటంకం కలిగించారని బ్లూ కోల్ట్ పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్‌టౌన్ సీఐ పేర్కొన్నారు.

జమ్మికుంటలో జోయాలుక్కాస్ జ్యువెలరీ ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం



ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్ 3 రోజుల జ్యువెలరీ ఎగ్జిబిషన్‌ను జమ్మికుంటలో ప్రారంభించింది. జ్యువెలరీ ఎగ్జిబిషన్‌ను తక్కలపల్లి రాజేశ్వర రావు (మునిసిపల్ చైర్మన్, జమ్మికుంట) ఇతర అధికారుల సమక్షంలో ప్రారంభించారు.